ఇస్లామీ బోధనల ఆధారంగా

# నిజమైన శాంతి

ప్రసంగము:

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మసీహ్ ఐదవ ఖలీఫా
అయ్యదుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

దివి: 21 ఆగస్టు 2022
జల్సా సాలానా జర్మనీ ముగింపు సమావేశము



# ఇస్లామీ బోధనల

# ఆధారంగా

# నిజమైన శాంతి

**ప్రసంగము**

**హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్**

**ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా**

**బినస్రిహిల్ అజీజ్**

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్యా ఖాదియాన్

(حقیقی امن اسلامی تعلیمات کی روشنی میں)

పుస్తకము పేరు : ఇస్లామీ బోధనల ఆధారంగా నిజమైన శాంతి
ప్రసంగము : హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు
తఆలా బినస్రిహిల్ అజీజ్
అనువాదము : హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్
ముద్రణ : 2023
ప్రతులు : 500
ముద్రణాలయం : ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్
ప్రచురణ : నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్
143516, జిల్లా: గుర్దాస్‌పూర్,
పంజాబ్, ఇండియా.

| | |
|---|---|
| Name of Book | : **Islami Bodhanala Adhaaranga Nijamina Shanthi** |
| Lectured By | : Hazrat Mirza Masroor Ahmad Khalifatul Masih V |
| First Edition | : 2023 |
| Copies | : 500 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**
**www.alislam.org**
**www.ahmadiyyamuslimjamaat.in**

# తొలి పలుకులు


| క్ర.సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | IV |
| 2. | అహ్మదియ్య జమాఅత్ జర్మనీ వార్షిక బహిరంగ సభ | 1 |
| 3. | వినాశనము నుండి రక్షించుకోగలరు | 2 |
| 4. | పొంచి ఉన్న ప్రమాదము రానే వచ్చింది | 2 |
| 5. | దేవుణ్ణి ఆశ్రయించనిచో వినాశనము తథ్యం | 3 |
| 6. | శాంతి పరిష్కారము వైపు శ్రద్ధ లేదు | 4 |
| 7. | ఆశా కిరణం శాంతి దూత | 4 |
| 9. | మహా ప్రవక్త స.అ.స. సృష్టించిన విప్లవం | 8 |
| 10. | గృహములే శాంతికి పునాదులు | 9 |
| 11. | నిజమైన శాంతికి మూలమేమిటి? | 11 |
| 12. | ఈ సృష్టికి ఒక దేవుడున్నాడనే నమ్మకం | 13 |
| 13. | ముస్లిములో గల పీడనానికి కారణమేమిటి? | 14 |
| 14. | శాంతికి దైవ ఏకత్వ నమ్మకం అనివార్యము | 17 |
| 15. | మసీహ్ మౌవూద్ జమాఅత్ కర్తవ్యము | 19 |
| 16. | ముగింపు దుఆ | 20 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

# తొలి పలుకులు

ఇస్లాం ఒక శాంతియుత ధర్మం. ఇస్లాం ప్రవేశ పెట్టిన దేవుడు సకల లోకాల సంరక్షకుడు, ఇస్లాం వ్యవస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యావత్ ప్రపంచమునకు సందేశహరులుగా అవతరించారు. ఇలాగే పవిత్ర ఖుర్ఆన్ సర్వ మానవాళి మార్గదర్శనము కొరకు ప్రసాదించబడెను.

ఈ పుస్తకంలో హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఎంతో నిజాయితి, నిర్భయంగా నేడు ప్రపంచములో అశాంతికి మూలకారణములైన విషయాలను స్పష్టంగా వివరించి, పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మార్గదర్శకాల ఆధారంగా శాంతి స్థాపనకు అమూల్యమైన సూచనలందించారు. మజ్లిసె శూరా ఆమోదిత ప్రతిపాదనలలో భాగంగా ఈ ప్రసంగమును తెలుగులో ముద్రిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జ్ తెలుగు డెస్క్ దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అమీర్, రివ్యూ కమిటి అధ్యక్షులు, తెలుగు బద్ర్ ఉప సంపాదకులు గౌ॥ ముహమ్మద్ అక్బర్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఇందుకు సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! ఈ పుస్తకము శాంతిస్థాపనకు ఉపయోగపడుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*

# ఇస్లామీ బోధనల ఆధారంగా

# నిజమైన శాంతి

**అహ్మదియ్య జమాఅత్ జర్మనీ 2022వ సం॥ వార్షిక బహిరంగ సభ ముగింపు సమావేశములో హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి అద్భుత, ఆత్మీయ ప్రసంగము**

దివి: 21 ఆగస్టు 2022, ఆదివారము, ఈవానె మస్రూర్, ఇస్లామాబాద్, టిల్ఫోర్డ్, యు.కె. నుండి ప్రత్యక్ష ప్రసారము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ۔
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝۱
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝۲ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝۳ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۝۴
اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۝۵ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۝۶
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَ لَا الضَّآلِّيْنَ ۝۷

**అహ్మదియ్యా జమాఅత్ జర్మనీ వార్షిక బహిరంగ సభ:**

అల్లాహ్ తఆలా అనంత కృపానుసారము నేటి ప్రపంచ పరిస్థితుల లో కూడ అహ్మదియ్య జమాఅత్ జర్మనీకి తమ వార్షిక జల్సా నిర్వహించు కొను భాగ్యము అల్లాహ్ తఆలా కలిగిస్తున్నాడు. గత సంవత్సరం కంటే విస్తృత ఏర్పాట్లతో మీరు ఈ జల్సాను నిర్వహించుకొంటున్నారు. ఇంతకు ముందు కోవిడ్ (Covid) మహమ్మారి ప్రపంచంను కుదిపి వేయగా, ఇంకా ఆ మహమ్మారి ఇబ్బంది ముగియక ముందే ఇప్పుడు యుద్ధ వాతావరణము ప్రపంచంను ఒక అత్యంత ప్రమాదకర స్థితికి చేర్చెను.

ప్రపంచంలోని ఏ ప్రాంతము కూడ రాబోవు ఈ వినాశనము నుండి సురక్షితంగా లేదని అనిపిస్తుంది.

**వినాశనము నుండి రక్షించుకోగలరు:**

ఏకేశ్వరుడైన అల్లాహ్ తఆలాను ఆశ్రయించనిదే ప్రజలు వినాశనము నుండి రక్షించు కోలేరు. యుద్ధ వాతావరణము, అశాంతి పరిస్థితి, ప్రాంతములు, దేశాల వినాశన స్థితులు ఏర్పడిన లేదా ఏర్పడు తున్న ప్రదేశాలు మా నుండి వేలాది మైళ్ల దూరములో ఉన్నందున మేము సురక్షితంగా ఉన్నామని ఇంతకు ముందు యూరప్, పశ్చిమ దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు భావిస్తుండెను. పరిస్థితులు దిగజారుతున్నవి, బాంబులు పడుతున్నవి, ప్రజలు మరణిస్తున్నారు, మహిళలు వితంతువులు అవుతున్నారు, పిల్లలు అనాథలవుతున్నారు, ప్రజలు వికలాంగులుగా మారుతున్నారు. ఇదంతా ఆసియాలో, మధ్య తూర్పులో, పేద దేశాలలో జరుగుతున్నది, మనకెలాంటి నష్టము జరగడం లేదు కదా! అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆయుధాలు విక్రయించాలనే ఉద్దేశంతో ఈ దేశాలకు ఆయుధాలు సరఫరా చేస్తున్నవి. వీరి చావు వీరిని చావనివ్వండి, మనదేం పోతున్నదని అనుకుంటున్నారు. కాని ఈ పరిస్థితులు మాకు కూడ ఎదురు కావచ్చునని వీరు మరచిపోయారు. తమ ప్రగతి భావనలో వీరి తెలివి తేటలు మందగించినవి, కండ్లు కనపడకుండా పోయినవి.

**పొంచి ఉన్న ప్రమాదము రానే వచ్చింది:**

పొంచి ఉన్న ఏ ప్రమాదము గురించి భయపడుతుంటిమో ఇప్పుడు అదే జరిగింది. యూరప్‌లో కూడ యుద్ధ వాతారణము తలెత్తినది. ఉక్రెయిన్ వలన రష్యా మరియు నాటో (NATO) దేశాలు ఎదురెదురుగా నిలబడినవి. ఎవరికి ఆధిక్యత లభిస్తుందో లేదా ఇరువురికి ఎంత నష్టము కలుగుతుందో అల్లాహ్ తఆలాకే తెలుసు. కాని దీని ఫలితములు చాలా ప్రమాదకరంగా ఉండుననే విషయము మాత్రము తథ్యం. ఇప్పటికి

సద్బుద్ధితో పని చేయని యెడల ఒక భయంకరమైన వినాశనము రూపంలో ఇది ముగియును. మనము గమనించినచో ఇప్పుడు తైవాన్ సమస్య కూడ తలెత్తినది. ఇలా యావత్ ప్రపంచం భయంకరమైన యుద్ధం ముంగిట నిలిచిన విషయము విధితమే. ఈ కాలపు దైవ అవతారుడు ఎంతో గట్టిగా ఇట్లు హెచ్చరించిరి.

“ఓ యూరప్! నువ్వు కూడ సురక్షితంగా లేవు, ఓ ఆసియా! నువ్వు సైతం భద్రంగా లేవు, ఓ దీవుల ప్రజలారా! ఎలాంటి కల్పిత దేవుడు మీకు సహకరించుటకు రాడు. నగరములను పడిపోతున్నట్లు నేను చూస్తున్నాను, జనావాసాలను నిర్మానుష్యమగుతున్నట్లు నేను తిలకిస్తున్నాను.” (హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 269)

**దేవుణ్ణి ఆశ్రయించనిచో వినాశనము తథ్యం:**

ఇదే ఉపదేశము, హెచ్చరిక, warning వలన అహ్మదియ్య సంస్థ ఖలీఫాలు సమాయానుసారము సూచిస్తు వచ్చిరి. నేను కూడ చాలా కాలము నుండి ఈ విషయమును సూచిస్తున్నాను. తమను పుట్టించిన ఏకేశ్వరుడైన దేవుణ్ణి ఆశ్రయించనిచో వినాశనమే తథ్యమని చెప్తూ వస్తున్నాను. వర్గములు సిద్ధమవుతున్నవి, దీని తుది ఫలితము పరస్పర వినాశమే. అందుకే గమనించండని సుదీర్ఘ కాలము నుండి చెప్తున్నాను. చాలా మంది ఈ మాటలను వింటారు, వినేవారు, ఇప్పటికి వింటున్నారు. పరిస్థితులు కొంచెం మంచిగా లేవు. సరే కొంత మేరకు స్థితులు చెడి పోయినవి. కాని మీరు వర్ణిస్తున్నట్లు భయంకరంగా, నిరాశజనకంగా పరిస్థితులు లేవని అనేవారు. ఇలా ప్రజలు నాతో కూడ అన్నారు, మన జమాఅత్ సభ్యులతో కూడ ఇలాగే మాట్లాడినారు. ఆయా విషయములను తక్కువగా అంచనా వేసినవారు పరిస్థితులు అతి దుర్భరంగా మారుతున్నాయని ఇవే పరిస్థితులు కొనసాగినచో ఎప్పుడైనా భయంకర యుద్ధము సంభవించునని అనడం మొదలెట్టినారు. ఇప్పుడు వారి థింక్ ట్యాంక్ (think tank),

విశ్లేషకులు సైతం ఇవే విషయములను బహిరంగంగా వెల్లడిస్తున్నారు. అయినను స్థిర శాంతిని ఏర్పాటు చేయుటకు వారి వద్ద ఎలాంటి పరిష్కారము లేదు. వాస్తవానికి ఇది వారికెలా సాధ్యమగును. శాంతి మూలము వైపు వారికి శ్రద్ధ లేదు. ప్రాపంచికములో మునిగి వున్నారు. ధర్మమును మరచిపోయారు.

**శాంతి పరిష్కారము వైపు శ్రద్ధ లేదు:**

శాంతికి ఎక్కడైతే పరిష్కారమున్నదో అటు వైపు ఈ ముస్లిమేతర ప్రభుత్వములు రావడానికి ఇష్టపడడం లేదు. దురదృష్టవశాత్తు ముస్లిం ప్రభుత్వములు సైతం రావడాన్ని కోరుకోడం లేదు. ఇప్పుడు కొందరు విశ్లేషకులు ఇట్లంటున్నారు. యుద్ధముల వలన సంభవించే వినాశనము ఎంత భయంకరంగా వుండుననగా ఒక అంచనా ప్రకారము యుద్ధ కాలములో, యుద్ధముల తర్వాత రెండు సంవత్సరములలో అణు ఆయుధాల వినియోగము వలన ప్రపంచములోని 66వ శాతం జనాభా నామరూపాల్లేకుండా కనుమరుగైపోవును. ఎవరూ ఊహించలేని విధంగా వినాశనం, విధ్వంసం సంభవించును. ఒక సామాన్య వ్యక్తి దీనిని ఊహించనే లేదు. నిశ్చయంగా చాలా ఘోరమైన పరిస్థితులు గలవు.

**ఆశా కిరణం శాంతి దూత:**

ఇటువంటి స్థితిలో ఆశా కిరణం, శాంతి నిలయంగా ఒకే వ్యక్తి ఉన్నారు. వారిని అల్లాహ్ తఆలా శాంతి, రక్షణ బోధనతో ప్రపంచానికి పంపించెను, వారే శాంతి దూత. అల్లాహ్ తఆలాకు మానవులందరికంటే అధిక ప్రియులు, వారిపైనే అల్లాహ్ తఆలా చివరి, సంపూర్ణ శాసనము అవతరించినది, వారి బోధన ప్రేమానురాగాల బోధన. అల్లాహ్ తఆలాతో తన సంబంధం వలన, తమపై అవతరించిన బోధనను ప్రపంచములో వ్యాపింపజేయడానికి, ప్రపంచమును వినాశనం నుండి రక్షించు ఆందోళన, ఇందుకు తీవ్రమైన బాధను భావిస్తు తమ జీవితమును

భారంగా చేసుకొనిరి. ఎంత వరకు తమ ఆరోగ్యమును క్షీణించుకొని రనగా, ఎంతగా బాధ పడేవారనగా, రోధిస్తు దుఆలు చేశారనగా అల్లాహ్ తఆలా వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. لَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ اَلَّا يَكُوْنُوْا مُؤْمِنِيْنَ (అష్షుఅరా: 26/4) అనగా వారు విశ్వాసులుగా మారరని నీవు తమ ప్రాణమును త్యజింతువా?

ప్రజలు తమ సృష్టికర్తను ఆశ్రయించి, వినాశనము నుండి తప్పించుకోవాలని మానవత్వము కొరకు వీరే హృదయపూర్వకంగా చింతన కలిగి వుండిరి. తమ ప్రాపంచికమును కూడ రక్షించుకోండి, తమ మరణానంత జీవితమును కూడ సాఫల్యము చేసుకోండి. వారు స.అ.స. ఎంతటి పరిపూర్ణ బోధనను అందించారనగా దానికి పోటీగా మరే బోధన నిలవ లేదు. వాస్తవానికి అల్లాహ్ తఆలా అందించిన నమ్మకం వలన వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నమ్మకం కలిగించిరి. కాని విచారమేమనగా ముస్లిములు ఈ బోధనను విస్మరించిరి. కేవలం విశ్వాస నినాదాలు చేస్తూ పరస్పరం ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారినారు. ఇందుకు ఇతరుల నుండి సహాయము కోరుతున్నారు.

కలిమా చదివేవారు మరో కలిమా చదివే వ్యక్తిని పర మత విరోధుల సహాయముతో హత్య చేస్తున్నారు. ముస్లిములకు ఇంత కంటే ఎక్కువ దురదృష్టం మరేముండును? ఇంతటి అందమైన బోధన, ఇటువంటి సానుభూతి కలిగిన ప్రవక్త స.అ.స.ను అనుసరిస్తున్నామని ప్రకటన చేస్తూ అల్లాహ్ తఆలా ప్రకోపమునకు గురవుతున్నారు. ప్రపంచంలో శాంతి, భద్రతలను స్థాపించే బదులు అశాంతి పేరును మూటగట్టుకున్నారు. ఈ కాలములో అల్లాహ్ తఆలా తనకు అత్యంత ప్రియమైన దాసుణ్ణి ప్రపంచములో శాంతి, భద్రతలను బోధించడానికి పంపిన శాంతి, భద్రత రాజు మాటను విననందున మాత్రమే ఇలా జరుగుతుంది. మాట వినక పోవడం వరకు పరిమితం కాక హద్దులు దాటుతు అతనిని, అతని

అనుయాయులను అవిశ్వాసులను తీర్పులు వెల్లడిస్తు, వారిని హత్య చేయడం ఇస్లాం సేవగా, ఖాతముల్ అన్బియా హ(జత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంతో గల అభిమాన ప్రమాణముగా భావిస్తున్నారు. అహ్మదీయుల జీవితములతో ఆడుకొనుట వారి దృష్టిలో పుణ్యమునందించును. కావున ఇటువంటి ప్రజలు ప్రపంచములో ఇస్లాం శాంతియుత శిక్షణను ఎలా వ్యాపింప చేయగలరు.?

వీరు సద్బుద్ధితో వ్యవహరించినచో బాగుండును. వీరి ధార్మిక విద్యావంతులు దుష్ట ఉలమాలు కాకుండా తెలివి తేటలను వ్యాపించు వారైనచో బాగుండును గాక. తద్వారా ఈ సమాజము ఏకమై హ(జత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయు వారము కావచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునితో కలిసి ప్రంపచానికి నిజమైన శాంతి, భద్రతల సందేశమును అందించవచ్చును. ఏది ఏమైనప్పటికి ఇది ఒక విడిగా వివరించవలసిన వివరణాత్మక అంశము.

ఇప్పుడు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, వారి స.అ.స.పై అవతరించిన శాసనము, శాంతి, భద్రతల బోధనను వ్యాపించుట గురించి వారి స.అ.స. బోధన ఆధారంగా ప్రపంచవ్యాప్త శాంతి గురించి నేను కొన్ని విషయములను ప్రస్తావింతును. నవూజు బిల్లాహ్! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అహ్మదియ్య సంస్థ అనుమానిస్తుందని, అగౌరవపరుస్తుందని, ఇందుకు బోధిస్తుందని నిందించడం జరుగుతుంది. కాని మేము నిజంగానే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ఆచరిస్తాము, వారి సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదరిస్తాము. జమాఅత్ లిటరేచర్ ఇందుకు సాక్ష్యంగా ఉన్నది. ప్రతి సంవత్సరం వేలాది సత్యస్వభావికులు ఈ బోధన, అభిమానమును చూసి అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో ప్రవేశిస్తున్నారు. తద్వారా ఇతరులు

కూడ ఇస్లాం అందించిన ఈ బోధన ఎంతో ప్రభావపూరితం, ఆదరణ, రక్షణను వ్యాపింపజేసే బోధన అని, ప్రపంచ శాంతి కొరకు ఇదే ఏకైక పరిష్కారమని ఒప్పుకోక ఉండలేక పోతున్నారు.

కొన్ని రోజుల క్రితం నేను యు.కె. వార్షిక సభలో జమాఅత్ అభివృద్ధి నివేదికలో సభ గురించి ప్రజలు వివరించిన ప్రతిస్పందనల సంఘటనలను వినిపించితిని. అహ్మదీయుల ఎలాంటి వాతావరణము, సభ పరిసరాలతో వారు ప్రభావితమైనారో, వారికి ఇస్లాం శాంతియుత బోధన గురించి ఎలా తెలిసిందో స్పష్టమగుతుంది. సారాంశమేమనగా మన వ్యతిరేకులు ఇష్టమున్నట్లు ఆలోచించుకో వచ్చును, భావించ వచ్చును. మనకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన ప్రేమ ఉన్నచో వారి సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ఆచరించవలెను, ప్రపంచంలో వ్యాపింపజేయవలెను. నేడు ప్రపంచంలో శాంతి భద్రతల కు ఏకైక పరిష్కారము ఇదే అని, రండి నేడు శాంతి భద్రతలను బోధించే ఈ గొప్ప వ్యక్తిత్వముతో ముడిపడి ఇహపరలోకములో తమకు శాంతి కలగాలని ప్రపంచానికి తెలుపవలెను. ఇవి కేవలం మాటలు మాత్రమే కాదు. మనము చరిత్రను చూసినచో ఆ ప్రవక్త ఏ విధంగా నిరక్షరాస్యులు, మూర్ఖులైన అరబ్బులను మూర్ఖత్వ అంధకారముల నుండి బయటకు తీసి ఉత్తమ ప్రవర్తనలు, విద్య, ఆచరణ శిఖరాల వరకు చేర్చిరని తెలుస్తుంది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "ఆ ప్రవక్తయే జంతువులను మానవులుగా మార్చారు. మానవులను సద్గుణవంతులుగా తీర్చిదిద్దారు. అనగా సత్యము, నిజమైన ప్రవర్తనల కేంద్ర సమానత్వములో స్థాపించారు. సద్గుణవంతులైన మానవులను దైవ స్వరూపులుగా మార్చి దైవ లక్షణాలతో తీర్చిదిద్దారు."

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 2 పుట 183, అల్ఇష్తిహార్ ముస్తైఖనన్ యూహిల్లాహుల్ ఖహ్హార్. ముద్రణ నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 2019)

కావున వారు స.అ.స. తమను విశ్వసించేవారికి, అభిమానించే వారికి సత్ప్రవర్తనల, ప్రార్థనల సూత్రములను నేర్పించారు. అవి వారిని అల్లాహ్ తఆలా సామీప్యము పొందేటట్లు చేసెను, వారి మాటలు, చేతలు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటట్లు చేసెను. అల్లాహ్ తఆలా సామీప్యంను పొందుటకే ప్రజల హక్కులను కూడ చెల్లించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హృదయపూర్వకంగా అనుసరించడంతో అల్లాహ్ తఆలా నిజమైన ప్రేమికునిగా మార్చే స్థాయికి చేరుకుంటాడు. నిజమైన ప్రేమ మరల మానవుణ్ణి ప్రతి మాట, కర్మను అల్లాహ్ తఆలా ప్రీతికి అనుగుణం గా చేసేటట్లు చేయును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన హృదయముతో అనుసరించు వ్యక్తి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. “మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన హృదయముతో అనుసరించుట, వారి స.అ.స.ను అభిమానించుట తుదకు మానవుణ్ణి దేవుని ప్రియునిగా మారుస్తుంది.” (హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 67)

**మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సృష్టించిన విప్లవం:**

ఇటువంటి విప్లవమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల హృదయములలో పుట్టించారు. అన్యారాధకులు ఏకేశ్వరవాదులుగా మారారు. దేవుని ప్రియులుగా ఎదిగిన ఏకేశ్వరులుగా మారినారు. వారు అల్లాహ్ తఆలాను ప్రేమించువారిగా, అల్లాహ్ తఆలా వారిని ప్రేమించు వానిగా మారెను. అల్లాహ్ తఆలాను ప్రేమించువారు ప్రార్థనల హక్కును కూడ చెల్లించడమే కాక ఉత్తమంగా చెల్లించారు. అల్లాహ్ తఆలా అందించిన బోధనను ఆచరించడం మొదలు పెట్టారు. ఎంతో గొప్పగా ఆచరించారు, ఇందుకు ప్రమాణాలను స్థాపించారు. ఎవరితోనైనా ప్రేమ కలిగినప్పుడు అతని ప్రతి మాటను, కర్మను ఆచరించుటకు మానవుడు ప్రయత్నిస్తాడు, అతని ప్రతి మాటను వినుటకు, దానిని నమ్ముటకు

ప్రయత్నిస్తాడు. ప్రేమను నోటితో మాత్రమే ప్రకటించడు. వారిలో దేవుని ప్రేమ పుట్టినప్పుడు అల్లాహ్ తఆలా సృష్టి అనగా ప్రజల హక్కులను చెల్లించుటకు శ్రద్ధ కలుగుతుంది. ప్రజల హక్కులను చెల్లించుటలో కూడ ఒకరు మరొకరి కంటే ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించువారిగా మారిపోయారు. ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే పరస్పరం అనురాగము సైతం ఏర్పడుతుంది. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఇతరుల హక్కులను కూడ చెల్లిస్తారు. ఇంతటి ప్రమాణము ఏర్పడినప్పుడు శాంతి భద్రతలకు పునాది పడుతుంది. ఇందుకు ప్రయత్నించినప్పుడు దీని ప్రమాణములు కూడ ఏర్పడతాయి. సారాంశమేమనగా అల్లాహ్ తఆలాతో భేటి అయ్యే మార్గములను మనకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూపించారు. ఈ ఉనికిపై అవతరించిన బోధనను ఆచరించినప్పుడే మనము ప్రపంచంలో శాంతి భద్రతలను ఏర్పరచగలము.

**గృహములే శాంతికి పునాదులు:**

గృహముల నుండే శాంతికి పునాది పడడం మొదలవుతుందని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. తర్వాత వీధులు, పట్టణములు, నగరములు, దేశము మరియు అంతర్జాతీయ స్థాయిలో దీని పరిధి విస్తరిస్తుంది. కావున ప్రతి స్థాయిలో ఒకరు మరొకరి మనోభావాలను, హక్కులను గుర్తించినప్పుడు శాంతి ఏర్పడుతుంది. ప్రతి శ్రేణి కొరకు ఇదే బోధనను అల్లాహ్ తఆలా వారి సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకు అందించెను. ప్రతి శ్రేణికి వీరు స.అ.స. ఈ బోధనను అందించారు. ఈ అంశం గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) విభిన్న సందర్భములలో ప్రసంగించేవారు. కాని ఒక సందర్భమున ఈ అంశంను "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ప్రపంచ శాంతి" అనే శీర్షికతో వారు (రజి) ఉపన్యసించారు. వారి (రజి) ఈ

ప్రసంగము నుండి ప్రయోజనము పొందుతు, దాని ఆధారంగా ఈ అంశం గురించి నేను కొన్ని విషయములను ఇప్పుడు తెలుపుదును.

శాంతి చాలా ముఖ్యమైన విషయమని మనము చూస్తున్నాము, భావిస్తున్నాము. శాంతి గురించి అందరు మాట్లాడుతారు, శాంతి ఎంతో ప్రధానమైనదని శాంతి స్థితియే ఇంటికి ప్రశాంతత, భద్రత అని, అంతర్జాతీయ స్థాయిలో కూడ శాంతి భద్రతలకు ఆధారమని ప్రతి ఒక్కరు అంటారు. ప్రతి దశలో శాంతి ఏర్పడాలని ఆశిస్తారు. కాని కేవలం కోరిక శాంతిని కలిగించలేదు. ఎందుకనగా ఇక్కడ కూడ స్వార్థముతో శాంతిని కోరుతున్నారు. ఇదే పరిస్థితిని మనము ప్రపంచంలో చూస్తున్నాము. స్వార్థము లేనిచో యుద్ధములు సంభవించనే సంభవించవు. సాధారణంగా ఎవరైనా శాంతి గురించి మాట్లాడినప్పుడు తన కొరకు మాత్రమే కోరు కుంటాడు. వాస్తవానికి కొన్ని సార్లు మానవుడు దుఆ చేసినప్పుడు దుఆ చేయకున్నను మానవుడు ఇట్లు అంటుంటాడు. అనగా కొన్ని సార్లు కోరిక నోటితో ఇట్లు వ్యక్తమవుతుంది. అల్లాహ్ తఆలా నాకు, నా భార్యాపిల్లలకు, నా సమీప బంధువులకు శాంతిని ప్రసాదించుము. ఇతరులకు కూడ ఇటువంటి శాంతి లభించాలని అంతగా తపన వుండదు. లేదా మానవుడు తన జీవితమును ప్రశాంతంగా గడుపుకొనుటకు ధనమును ఆశిస్తాడు, దానిని ఉత్తమమని భావిస్తాడు. కాని శత్రువుకు కూడ ధనము లభించాలని అతడు ఆశించడు. కేవలం తన కొరకు మాత్రమే ధనము మంచిదని భావిస్తాడు. ఆరోగ్యము మంచిదని భావించినచో అతడు శత్రువు కొరకు కూడ ఆరోగ్యము మంచిదని భావించడు. శత్రువు శక్తిహీనంగా, బలహీనంగా వుండాలని, తద్వారా తనకు శత్రువుపై ఆధిక్యత లభించాలని ఆశించును. ఇలాగే గౌరవము, అంతస్తు కోరినచో ప్రజలు తమ కొరకు కోరుకుంటారు. ప్రతి ఒక్కరి కొరకు ఆశించరు. నాకు లభించిన గౌరవము, స్థాయి ఇతరులకు కూడ లభించాలని వీరెన్నడు కోరుకోరు. సామాన్యంగా

ప్రజలలో గాని నాయకులలో గాని ఇటువంటి దృశ్యములే మనకు కనిపిస్తున్నాయి. ఈ భావన ఫలితము వల్లనే రాజకీయ నాయకులు అధికారము చేజిక్కించు కొనుటకు పరస్పరం కలహాలు, వివాదములకు పాల్పడుతున్నట్లు, ఒకరు మరొకరిపై తమ దేశములలోనే చేయు హింసలను మనము చూస్తున్నాము. కేవలం శాంతిని ఆశించినచో అది అశాంతికి కారణము కావచ్చును. ఎందుకనగా అందులో స్వార్థమున్నది. శాంతిని ఆశిస్తున్నవారు కేవలం తమ కొరకు లేదా తమ సమీప బంధువుల కొరకు లేదా తమ జాతి కొరకు శాంతిని పొందాలని కోరుకుంటున్నారు. ఇందుకు విరుద్ధంగా ఇతరులు లేదా శత్రువుల శాంతిని లేకుండా చేయాలనే వారు ఆశిస్తున్నారు. తమకు ఒక విధంగా ఇతరులకు మరో విధంగా ఆశించు ఈ సూత్రమును ప్రపంచములో కొనసాగించినచో ప్రపంచములో స్థాపించబడే శాంతి కేవలం కొద్ది మందికి మాత్రమే లభించును. ప్రపంచవ్యాప్త శాంతి ఏర్పడదు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడని శాంతిని మనము నిజమైన శాంతి అని చెప్పలేము. వ్యక్తిగత, వంశపూరిత, కుల, మతాలు, దేశ అవసరాలను దాటి ప్రయత్నించినప్పుడే శాంతి అనబడును. ఒక కేంద్ర భావనకు లోబడి కృషి చేయవలెను. నా పై ఒక పై స్థాయి ఉనికి ఉన్నది, అది కేవలం నా కొరకు కాక మొత్తం ప్రపంచం కొరకు శాంతిని ఆశిస్తున్నదని మానవుడు గ్రహించినప్పుడే ఇది సాధ్య మగును. ఆ ఉనకిక నా కుటుంబానికి, దేశమునకే కాక యావత్ ప్రపంచానికి శాంతిని ఆశిస్తున్నది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి బోధన కేంద్ర సూత్రమేమనగా నన్ను ఒక పై స్థాయి ఉనికి గమనిస్తున్నది, దాని కొరకు నేను నా మాటలను, చేతలను సంయమన పర్చుకోవలెననే భావన కలిక ఉండవలెను.

**నిజమైన శాంతికి మూలమేమిటి?**

ఈ సూత్రమును పాటించుటకు తమకు కోరుకున్నదే ఇతరులకు

కోరవలెననే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన ఈ సువర్ణ సూత్రమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఈ సూత్రమును గుర్తుంచుకొంటూ నేను కేవలం నా కొరకు లేదా నా జాతి కొరకు లేదా కేవలం నా దేశం కొరకు శాంతిని ఆశించినచో నాకెన్నడు అల్లాహ్ తఆలా సహాయ, సహకారము, అతని ప్రీతి లభించదని సదా భావించవలెను.

సర్వము అల్లాహ్ తఆలా కొరకే చేయాలని మానవుడు విశ్వాసము కలిగి ఉన్నప్పుడు మాత్రమే స్వచ్ఛమైన శాంతి ఏర్పడును. అల్లాహ్ తఆలా మనకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇట్లు బోధించెను. اَلْمَلِكُ الْقُدُّوْسُ السَّلٰمُ الْمُؤْمِنُ (అల్ హష్ర్:59/24) అనగా అతడు సర్వాధికారి, (స్వయముగా) పరిశుభ్రుడు (ఇతరులను శుభ్ర పరచును) ప్రతి లోపము లేని అతీతుడు. అందరికి శాంతినొసంగును. అందరి రక్షకుడు. اَلْمَلِكُ الْقُدُّوْسُ السَّلٰمُ الْمُؤْمِنُ అని బోధించి మానవ సంకల్పము లను శుద్ధి చేసెను. సంకల్పములు సదుద్దేశము కలిగి ఉండనంత వరకు పనులు కూడ సరిగ్గా జరగవనే విషయం విధితమే. సదుద్దేశమే లేనప్పుడు పనిలో శుభం ఎలా కలుగును? సంకల్పములు మంచిగా వుండనంత వరకు పని ఎన్నటికి చక్కగా జరగనే జరగదని తప్పక గుర్తుంచుకోవెలను.

నేడు ప్రపంచములో సంభవిస్తున్న యుద్ధములు, పీడనములకు ముఖ్య కారణం మానవుని సంకల్పములు పవిత్రముగా లేకపోవడమే. ప్రజలు నోటితో మాట్లాడుతున్న విషయముల ప్రకారం ఆశించడం లేదు. వారి ఆశయముల మేరకు మాటలు, చేతలు లేవు. ప్రపంచములోని ఈ పీడనముకు ధనిక, అభివృద్ధి చెందిన దేశాల పాత్రయే ఎక్కువగా వున్నది. నేడు యుద్ధమును ప్రపంచం మంచిది కాదని అంటున్నది. యుద్ధము మంచిది కాదని ప్రతి నాయకుడు వ్యాఖ్యానిస్తున్నాడు. కాని మాకు వ్యతిరేకంగా ఎవరైనా యుద్ధము చేసినచో అది మంచిది కాదని మాత్రమే దీని భావము. కాని వారు యుద్ధమును ప్రారంభించినచో అది చెడు

విషయం కాదు. 'సలాం' అనగా శాంతిని అందించు ఉనికి వైపు వీరి దృష్టి లేనందుకే ఈ లోపము ఏర్పడుతుంది. మనకు లబ్ధి కలుగుతున్నంత వరకు మనము శాంతి నినాదాలు చేయుటను ఆచరిస్తాము. కాని మన ప్రయోజనానికి విరుద్ధంగా జరిగినచో మనము ఖండించెదము. మన శత్రువుకెవరైనా సహాయం చేసినచో, ఆయుధాలు సరఫరా చేసినచో ఎట్టి పరిస్థితిలో మేము అంగీకరించం. కాని ఎవరైనా హింసకు పాల్పడు తున్న వారికి మనం ఆయుధాలు అందించినచో ఇది సమంజసమే. ఇలాంటి భావన కలిగి ఉన్నప్పుడు నిజమైన శాంతి ఎలా ఏర్పడుతుంది?

**ఈ సృష్టికి ఒక దేవుడున్నాడనే నమ్మకం:**

ఈ సృష్టికి ఒక దేవుడున్నాడు. అందరు శాంతియుతంగా వుండా లని అతడు ఆశిస్తున్నానడని విశ్వసించినప్పుడు ప్రపంచములో నిజమైన శాంతి ఏర్పడును. ఈ విశ్వాసమున్నప్పుడు, దీనిని ఆచరించినప్పుడు మాత్రమే మానవుని కోరికలు స్వార్థమును దాటును. ప్రపంచమునకు అవసరమైన ప్రయోజనము కలిగించును. ఇలా జరిగినప్పుడు మన ఆలోచనలు, శాంతి, భద్రతలను స్థాపించు ప్రమాణములు మరో విధంగా వుండును. ఫలానా విషయముతో మనకు లబ్ధి కలుగుతుందా లేదా అని మనము ఆలోచించము. యావత్ ప్రపంచముపై దీని ప్రభావము ఎలా వుండునని మనము ఆలోచించెదము. ప్రాపంచీకులు తమ లాభము కొరకు ఎల్లప్పుడు ఇతరుల శాంతిని నాశనం చేస్తారు. కాని ఒక పై స్థాయి ఉనికి వున్నదని విశ్వసించేవారు ఎన్నడు ఇలా ధైర్యము చేయలేరు. ఎందుకనగా మేము ఇలా చేసినచో మనపై ఉన్న పై స్థాయి ఉనికి మనలను నలిపి వేయునని వారికి తెలుసు. సారాంశమేమనగా పై స్థాయి గల ఒక ఉనికి వున్నదని అంగీకరించనంత వరకు, దాని ప్రేమ మనసులో కలుగనంత వరకు స్వచ్ఛమైన శాంతి ఏర్పడదు. శాంతి ప్రదాత అల్లాహ్ తఆలా అనే విశ్వాసమును ఇస్లాం మాత్రమే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

ద్వారా ప్రవేశపెట్టెను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అల్లాహ్ తఆలా అవతరించిన బోధనలో ఇట్లు ఉపదేశించెను. قَدْ جَآءَكُم مِّنَ ٱللَّهِ نُورٌ وَكِتَٰبٌ مُّبِينٌ يَهْدِى بِهِ ٱللَّهُ مَنِ ٱتَّبَعَ رِضْوَٰنَهُۥ سُبُلَ ٱلسَّلَٰمِ (అల్ మాయిదహ్: 5/16,17) అనగా నిశ్చయంగా మీ కొరకు అల్లాహ్ నుండి ఒక వెలుగు, ఒక కాంతి వంతమైన గ్రంథము అవతరించి వున్నది. దాని ద్వారా అల్లాహ్ ఇచ్ఛను అనుసరించిన వారిని అతడు శాంతిపథము నందు నడిపించును. ఇలా అల్లాహ్ తఆలా శాంతిపథంను పంపించెను, సర్వ మార్గదర్శకాలతో కూడిన ఒక గ్రంథము కూడ పంపెను. అందులో శాంతికి అవసరమగు అన్ని స్పష్టమైన మార్గాలు సైతం బోధించబడెను. కనుక ఇప్పుడు వాటిని అనుసరించిన వారు మాత్రమే రక్షణ, శాంతి మార్గాలను పొందెదరు. నేడు ముస్లింలలో అశాంతి, పీడన స్థితి వున్నచో, పరస్పరం యుద్ధముల పరిస్థితి నెలకొన్నచో వీరు అల్లాహ్ తఆలా ప్రసాదించిన, పంపిన గ్రంథము, కాంతిని అనుసరించడం లేదను విషయం స్పష్టమగుతుంది. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తామనే ప్రకటనలు నిస్సందేహంగా చేస్తున్నారు. కాని ఆచరణ ఇందుకు భిన్నంగా ఉంది. అల్లాహ్ తఆలా మాట ఎన్నడు తప్పు కాలేదు. అల్లాహ్ తఆలా వాఖ్యము ఎన్నడు పొరపాటు కాలేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయాలు ఎన్నడు అసత్యం కాలేవు.

**ముస్లిములో గల పీడనానికి కారణమేమిటి?**

ముస్లింలలో గల పీడనానికి కారణమేమనగా వీరు స్పష్టమైన గ్రంథమును విశ్వసిస్తామని ప్రకటిస్తున్నారు, కాని అందులోని బోధనను ఆచరించడం లేదని స్పష్టమగుతుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమిస్తామని ప్రకటిస్తున్నారు, కాని వారి స.అ.స. ఆదర్శమును, బోధనను ఆచరించడం లేదు.

కావున ఆ బోధనను తమ జీవితములలో ఆచరించుట నేడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుణ్ణి విశ్వసించేవారి

కర్తవ్యము. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములను పాటించినప్పుడే తమ సమాజం లో శాంతి, భద్రతలను ఏర్పరచగలరు. ప్రపంచానికి కూడ శాంతి సందేశ మందించగలము. లేనిచో మీరు తమ మాటలను, చేతలను సంయమనం చేసుకున్న తర్వాతనే మాకు ఉపదేశం చేయండని ప్రపంచము సూచించును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఇప్పుడు ఆకాశము క్రింద ఒకే ప్రవక్త గలరు, ఒకే గ్రంథము గలదు. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం, వీరు ప్రవక్తలలో సర్వోత్తములు, సర్వోన్నతులు, సందేశహరులందరిలో పరిపూర్ణులు, సంపూర్ణులు. ఉత్తమోత్తమ ప్రవక్త, అత్యుత్తమ పురుషులు. వీరిని అనుసరించడంతో అల్లాహ్ తఆలా లభించును, చీకటి తెరలు మటుమాయమైపోవును. ఇహలోకంలోనే నిజమైన మోక్షపు సంకేతములు స్పష్టమగును. పవిత్ర ఖుర్ఆన్ నిజమైన, సంపూర్ణమైన మార్గదర్శకాలు, ప్రభావములను కలిగి వున్నది. దీని ద్వారా స్వచ్ఛమైన విద్యలు, జ్ఞానములు లభించును. మానవ మలినముల నుండి హృదయము పవిత్రమగును. మానవుడు మూర్ఖత్వము, నిర్లక్ష్యము, అనుమానముల ముసుగుల నుండి మోక్షము పొంది గట్టి నమ్మకము గల స్థాయికి చేరుతాడు."

(బరాహీనె అహ్మదియ్య, రూహానీ ఖజాయిన్ సంపుటి 1:పుట 557-558, సూచనలోని సూచన)

నిశ్చయముగా అల్లాహ్ తఆలా తన కాంతి అనగా దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను, సకల విద్యలు, విజ్ఞానంల సెలయేరు, మార్గదర్శక జ్యోతి, శాంతి సందేశము, ప్రకాశ వంతమైన గ్రంథము పవిత్ర ఖుర్ఆన్‌ను పంపి మానవాళిపై ఎంతో గొప్ప ఉపకారము చేసెను. మానవుడు దీనిని సద్వినియోగం చేసుకోకుండా తమను సర్వనాశనం చేయు స్వార్థ లాభములకు బందీ అయినచో ఇంత కంటే ఘోరమైన దురదృష్టము మరేముండును.

తమ ఇహపరలోకమును సరిచేసుకోవాలంటే, శాంతి, భద్రతల

తో జీవించాలంటే మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసిన ఈ అల్లాహ్ తఆలా శాసనమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. يَّهۡدِىۡ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضۡوَانَهٗ سُبُلَ السَّلٰمِ అనగా ఒక కాంతి వంతమైన గ్రంథము అవతరించి ఉన్నది. దాని ద్వారా అల్లాహ్ ఇచ్ఛను అనుసరించిన వారిని అతడు శాంతిపథము నందు నడిపించును. అను ఈ ప్రకాశవంతమైన గ్రంథపు సూచనను సదా గమనించవలెను. ఈ జ్యోతిమయ గ్రంథ మార్గదర్శనమును చదవవలెను, జ్ఞాపకముంచు కోవలెను. అప్పుడే سُبُلَ السَّلٰمِ అనగా శాంతి మార్గములలో నడుచువారమ గుదుము. భద్రత రహదారులలో నడుచు వారగుదుము. మానవ శాంతికి భంగము కలిగించే ఏ ఒక్క ఆదేశము కూడ ఇందులో లేదు.

ఇదే సందేశమును నేడు మనవారికి, ఇతరులకు మనం అందించుట మన బాధ్యత. ఇదే శాంతికి మూలం. ఇదే విప్లవంను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో కల్పించారు. ఆచరణ రూపంలో اِذَا خَاطَبَهُمُ الۡجٰهِلُوۡنَ قَالُوۡا سَلٰمًا (అల్ ఫుర్ఖాన్:25/64) అనగా అజ్ఞానులు వారితో వ్యర్థపు మాటలనినను వారు (జగడమాడక) ఇట్లందురు "మేము మీ కొరకు శాంతికై ప్రార్థింతుము" బోధనకు అనుగుణంగా ఒక జమాఅత్‌ను సిద్ధము చేసిరి. ఇటువంటి పరిస్థితిని మనము మనలో మరియు ప్రపంచములో సృష్టించినప్పుడు మన పరిస్థితి, మన ప్రస్తుత కాలము కూడ శాంతియుతంగా మారును, మన భవిషత్తులో సైతం శాంతి ఏర్పడును. కనుక హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ను విశ్వసించేవారి గొప్ప బాధ్యత ఏమనగా వారు తమ గృహములతో పాటు తమ సమాజములో కూడ శాంతి, భద్రతలను ఏర్పరచవలెను, ప్రపంచంలో కూడ శాంతి, భద్రతలను ఏర్పాటు చేయవలెను.

మన హృదయములు కూడ స్వచ్ఛమైన దైవ ఏకత్వముతో పూరించ బడినప్పుడే ప్రపంచమును కూడ స్వచ్ఛమైన దైవ ఏకత్వము వైపు

ఆహ్వానించ వచ్చును.

**శాంతికి దైవ ఏకత్వ నమ్మకం అనివార్యము:**

దైవ ఏకత్వము స్థాపించబడనిదే శాంతి ఏర్పడదనే విషయము తథ్యము. ఒక ఉన్నత స్థాయి ఉనికిని నమ్మవలసిన ఆవశ్యకత అనివార్యమని ఇంతకు ముందే తెలుపబడెను. ఆ ఉన్నత స్థాయి ఉనికి అల్లాహ్ తఆలాయే. హృదయములో దైవ ఏకత్వ భావన ఏర్పడనిదే ఆ ఉన్నత స్థాయి ఆలోచన కలుగదు. దైవ ఏకత్వము ఏర్పడనంత వరకు యుద్ధములు కూడ జరుగుతూనే వుంటాయి. నిజమైన సోదరభావము ఏర్పడినప్పుడే, పరస్పరం ప్రేమానురాగము కలిగినప్పుడే, సోదరభావ స్థితి ఏర్పిడినప్పుడే యుద్ధములు కూడ అంతమైతాయి.

ప్రజలలో నిజమైన సోదరభావము ఏర్పడనంత వరకు శాంతి ఏర్పడనే ఏర్పడదు. ఏకైక దేవుణ్ణి విశ్వసించనంత వరకు, ఏకైక దేవునితో సంబంధము కలిగించుకోనంత వరకు స్వచ్ఛమైన సోదరభావము ఏర్పడే అవకాశము లేదు. నమ్మడంతో మాత్రమే సరిపోదు, ఒక సంబంధము ఏర్పరచుకోవలెను. దీని శిక్షణ కూడ మనకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించినది. ముస్లింలలో సోధరభావము విస్తృత స్థాయిలో ఏర్పడాలని اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ (అల్ ఫాతిహా: 1/2) అనగా ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనములు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా మనకు బోధించి, దానిని ప్రతి నమాజ్‌లో పఠించాలని ఆదేశించెను. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ను పఠించడంతో అల్లాహ్ తఆలా సంరక్షణ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి వున్నదనే భావము కలుగుతుంది. ఈ పదాలను చదవడంతో మానవుని ఆలోచన విస్తరిస్తుంది. యావత్ ప్రపంచం, సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ తఆలాను మానవుడు ప్రశంసిస్తాడు. అతడు క్రైస్తవులకు కూడ సంరక్షకుడే, హిందువులకు కూడ సంరక్షకుడే, యూదులకు కూడ సంరక్షకుడే, అతడు ప్రతి ఒక్కరి

సంరక్షకుడు. ఈ పదాలను మనిషి చదివిన తర్వాత అతడెలా మరొకరిని ద్వేషించును. ఇదే విషయమును నేను ఒకసారి అమెరికాలో ముస్లిమేతరుల సమావేశంలో ప్రస్తావించినప్పుడు వారిట్లు అభిప్రాయపడిరి. ఇదెటువంటి బోధన? నిజంగానే ఇస్లాం బోధన వలన ఎన్నడు ఒక స్వచ్ఛమైన ముస్లిం హృదయములో ఇతరుల పట్ల కోపము, ద్వేషము కలిగే ఆస్కారమే లేదు. رَبِّ الْعٰلَمِيْنَ అనే పదములు అందరిని ఆవహించి వున్నవి. ఇదే విషయము శాంతి, భద్రతలను విస్తృత పరిధిలో వ్యాపింపజేయుటకు విశాల మార్గములను తెరుచును. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَలో ఇట్లు తెలుప బడెను. ఒకవేల నిజమైన దైవ ఏకత్వము ఏర్పడినప్పుడు సకల లోకాల సంరక్షకుని కీర్తనలను మానవుడు నాలుకతో ఉచ్చరించినప్పుడు మానవుని హృదయములో ఏ జాతి పట్ల లేదా క్రైస్తవుల పట్ల లేదా హిందువుల పట్ల లేదా యూదుల పట్ల అసూయ కలగడం అసాధ్యం. ఒక వైపు వారి వినాశనమును ఆశిస్తు మరొక వైపు వారిని చూసి ఎలా అల్లాహ్ తఆలాను కీర్తించ గలడు, ప్రశంసించగలడు. ఇది సాధ్యము కానే కాదు. నిజమైన దైవ ఏకత్వవాదియే స్వచ్ఛమైన శాంతి, భద్రతలకు నాయతక్వము వహించ గలడు. ముస్లింలు వాస్తవరీతిలో ఈ యదార్థమును అర్థము చేసుకున్నచో, దీని ప్రకారము తమ జీవితములను మలచుకున్నచో ప్రపంచములో నిజమైన శాంతి ప్రియులుగా వీరే ఎదగగలరు. అందుకే నేను పదే పదే తెలుపుతున్న విషయమేమనగా ఇందుకు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునితో కలిసి నడవడం అవసరం. అప్పుడే నిజమైన అవగాహన, జ్ఞానము, స్ఫూర్తి ఏర్పడవచ్చును. కాని నేను మరల చెప్తున్న విషయమేమనగా ఈ విషయము మనపై కూడ ఒక బాధ్యత మోపుతున్నది. అనగా మనము మన స్థితులను మార్చుకోవలెను. మనము హృదయపూర్వకంగా కాక కేవలం నోటితో اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ అను పదాలను మన నమాజులలో చదివేవారము కాకూడదు.

హృదయము, మనసుల లోతున భావన లేనప్పుడు మనము కూడ కుట్ర, పీడనము సృష్టించేవారిలో చేరెదము. శాంతి, భద్రతలను వ్యాపింపజేయు వారము, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరిచయం చేసిన బోధనను అనుసరించినవారిలో మనము పరిగణించబడము.

అందుకే చాలా ఆలోచించవలసిన సందర్భమిది, చాలా గమనించ వలసిన అవసరమున్నది. ఇది చింతించవలసిన సమయము. నిజమైన శాంతి, భద్రతలను ప్రపంచములో స్థాపింపజేయుటకు ప్రతి ఒక్క అహ్మదీ ఏకైక దేవుని పట్ల తన విశ్వాసమును దృఢపరచుకోవలసిన అవసర మున్నది. అల్లాహ్ తఆలా ప్రేమను తమ హృదయములలో నాటుకోవలెను, మరో ప్రేమ దానిని మించిపోకూడదు. అతని ఆదేశములను ఆచరించుట కు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన బోధన అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను తమ జీవితములలో ఆచరించవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లోని ప్రతి ఆదేశము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఉపదేశము ప్రకారము మన మాటలు, చేతలను మార్చుకొను స్థాయికి మనము ఎదిగినప్పుడు మాత్రమే మనము ప్రపంచానికి నిజమైన ఇస్లాం సందేశము అందించగలము. వారికి మనము నిజమైన శాంతి సూత్రముల బోధనను తెలుపడమే కాక తమ ఆచరణతో కూడ వారికి నేర్పించగలము. ప్రపంచంలో నిజమైన శాంతిని స్థాపించుటకు ఇదే ఏకైక మార్గము. మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచ శాంతికి ఉత్తమ దూతగా నిరూపించుటకు ఇదే కారణమగును. దీని ద్వారనే ఇస్లాం విమర్శకుల నోరు మూయించ వచ్చును.

**మసీహ్ మౌవూద్ జమాఅత్ కర్తవ్యము:**

సారాంశమేమనగా నేడు ఈ బాధ్యత మసీహ్ మౌవూద్ జమాఅత్ నకు అప్పగించబడెను. మనం కూడ కుటుంబ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు దీని ప్రకారం తమ వంతు పాత్ర పోషించని

చో మనము కూడ శాంతి, భద్రతలతో జీవించగలమనే నమ్మకమేమి లేదు, ఇలాగే మన భావితరాలు కూడ శాంతి, భద్రతలతో జీవించుటకు ఎలాంటి ఆధారం లేదు, ఇంకా ప్రపంచ శాంతి, భద్రతలకు కూడ ఎలాంటి నమ్మకము లేదు. ప్రపంచమును అంధకారముల నుండి కాంతి వైపు తీసుకెళ్లుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

**ముగింపు దుఆ:**

దుఆలో అందరు ఇట్లు దుఆ చేయండి. సభలో పాల్గొన్న సభికు లందరికి సభ శుభములను అల్లాహ్ తఆలా అందించుగాక! ప్రతి ఒక్కరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులుగా చేయు గాక! ప్రపంచ ప్రస్తుత పరిస్థితులలో త్వరగా శాంతి, భద్రతలను ఏర్పరచు గాక! తద్వారా మరల విస్తృత స్థాయిలో, అదే వైభవంతో అన్ని రకాల చింతల నుండి స్వతంత్రత పొందుతూ మనం మన సభలను నిర్వహింతుము గాక! సభల ద్వారా తమ ఆధ్యాత్మిక, విజ్ఞాన దాహమును తీర్చు కొందుము గాక! నిజంగానే తమ జీవితములను ఇస్లామీ బోధనకు అనుగుణంగా మార్చుకొందుము గాక! మనము అల్లాహ్ తఆలా ఆప్యాయత, అతని అనుగ్రహములను సమకూర్చుకొందుము గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఇక దుఆ చేయండి! (దుఆ)

దుఆ తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. జర్మనీ జల్సలో పాల్గొన్న సభికుల సంఖ్య మొదట వినండి. తర్వాత నినాదాలు చేయండి. నివేదిక ప్రకారం సభలో మొత్తం 19782 మంది పాల్గొన్నారు. వీరిలో స్త్రీలు 9482 మంది కాగా పరుషులు 10300 మంది ఉన్నారు. వీరితో పాటు ఇతర మాధ్యమాలతో సభను విన్న వారి సంఖ్య కూడ 40 వేలకు పైననే ఉన్నది. దీని తర్వాత మీరు నిర్వహించుకోవలసిన కార్యక్రమాలను కొనసాగించండి. (అల్‌ఫజ్ల్ ఇటర్నేషనల్ 27 సెప్టెంబర్ 2022, పుట 6-10)

# Haqeeqi Aman
# Islami Taleemat Ki Roshni Mein
(in Telugu)

